ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 60
సంచిక : 182
పేజీలు : 2
గురువారం, మార్చి 26, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**టీ మీడియా, మార్చి 25, భద్రాచలం :** ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని

మిగతా 2లో

# భద్రాచలం భద్రత, భరోసా కల్పించాలి

## మంత్రి తుమ్మలకు సిపిఎం వినతిపత్రం



**టీ మీడియా , మార్చి 25 , భద్రాచలం** :అభివృద్ధికి నిధులు కేటాయించి భద్రాచలం కు భద్రత భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఎం ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది.భద్రాచలం పట్టణాన్ని పోలవరం ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పున:నిర్మాణ పనులను వెంటనే చేపట్టి భద్రాచలం పట్టణానికి భద్రత కల్పించాలని ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలలోనే ఐదు గ్రామపంచాయతీల విలీనంపై తీర్మానం చేసి భద్రగిరి అభివృద్ధికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈనెల 27వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు మంత్రులు భద్రాచలం పర్యటనకు రావటాన్ని స్వాగతించారు.అదే సందర్భంలో పర్యటనకే పరిమితం కాకుండా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.కరకట్ట పునర్మించకపోతే రామయ్యకు పట్టణానికి ముప్పు తప్పదు కాబట్టి భద్రాచలం కరకట్ట పునర్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు.జిల్లా లో అత్యంత ప్రతిష్టాత్మక సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి తగినన్ని నిధులు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని రామాలయ అభివృద్ధికి ఒకే దశలో నిధులను విడుదల చేసి అభివృద్ధి చేయాలి.రామాలయం అభివృద్ధి భద్రాచల పట్టణ సుందరీకరణకు 580 కోట్ల రూపాయల ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో ఆ మొత్తం ఒకేసారి మొత్తం నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధిపై నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. మొదటి దశ పనులలోనే భద్రాచలం పట్టణ సుందరీకరణ పనులను సైతం చేపట్టాలనీ కోరారు.మాడవీధుల అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలనీ మాడవీధుల అభివృద్ధి కోసం తమ నివాస భూములను వ్యాపార సముదాయాలను కోల్పోయిన పేదలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద అధికారులు హామీ ఇచ్చిన ప్రకారం ఇంటి స్థలాలను శ్రీరామనవమి రోజునే ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే స్థల గుర్తింపుతో పాటు భూ సేకరణ సైతం అధికారులు పూర్తిచేసిన నేపథ్యంలో వెంటనే సేకరించిన భూమిని పేదలకు అందివ్వాలన్నారు.

**ప్రభుత్వ ఇసుక రీచ్ ను వెంటనే ప్రారంభించాలి**

ఆరు సంవత్సరాలుగా భద్రాచలం కేంద్రంగా ఇసుక రీచ్ ప్రారంభం కాకపోవటానికి ప్రధానంగా అధికార పార్టీకి చెందిన నాలుగు వర్గాలు నాలుగు గిరిజన సొసైటీలను నమోదు చేసుకోవడమేనని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంత్రులు జోక్యం చేసుకొని భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వ ఇసుక రీచ్ ను ప్రారంభించి పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలి. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక వలసపోయే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు ప్రభుత్వమే పరిష్కారం చూపించాలనీ అన్నారు.రోడ్డు ల మరమ్మతులు చేపట్టాలి.భద్రాచలం నుండి వెంకటాపురం వరకు వంద కిలోమీటర్ల మేర రహదారులు పూర్తిగా ధ్వంసం అయిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి శ్రీరామ నవమి రోజునే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలనీ, రోడ్లు ధ్వంసం అవడంతో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి కూడా లేదని,అందుకని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతినిధి బృందంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ లు ఉన్నారు.

## టీ మీడియా కథనాలకు స్పందించిన యంత్రాంగం



**టీ మీడియా,మార్చి 25,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ఐకెపి కార్యక్రమాల అమలులో బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి, సీఐఎఫ్ అంశాలకు సంబంధించి వెలుగుచూసిన అవకతవకలపై టీ మీడియా కథనాలు రావడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీజ, ఐఏఎస్ ఆదేశాల మేరకు డీఆర్డీఓ శ్రీ రామ్ సూచనలతో ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో అడిషనల్ డీఆర్డీఓ జయశ్రీ, బ్యాంక్ లింకేజ్ డీపీఎం ఆంజనేయులు, స్త్రీనిధి ఆర్ఎం రవీందర్ నాయక్, సింగరేణి ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ మల్లెల రమేష్ సభ్యులుగా ఉన్నారు. కమిటీ బుధవారం సింగరేణి మండలంలో ప్రాథమిక విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా ఐకెపి సీసీలు, ఏడు గ్రామపంచాయతీల వివోఏలను కార్యాలయానికి పిలిపించి వివరాలు సేకరించారు. మోట్లగూడెంలో బ్యాంకు లింకేజ్ వ్యవహారంపై సంబంధిత బ్యాంకు మేనేజర్‌తో పాటు సీసీ గౌస్య, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, వివోఏలను ప్రశ్నించారు. అలాగే మాదారం, పేరుపల్లి, గుట్టకింద గుంపు, చీమలపాడు, భాగ్యనగర్ తండా గ్రామాలకు చెందిన స్త్రీనిధి వివోఏల పనితీరును సమీక్షించారు. విచారణ అనంతరం ప్రాథమిక నివేదికను సిద్ధం చేసి డీఆర్డీఓ ద్వారా జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఇదిలా ఉండగా, స్త్రీనిధి రికవరీలలో పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని ఈ నెల 30లోపు తప్పనిసరిగా వసూలు చేసి ఖాతాల్లో జమ చేయాలని బాధ్యులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.









## రైతుల ఆదాయం పెంపు ప్రధాన లక్ష్యం



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా ,ఖమ్మం, మార్చి 25 :** గా సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు.బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా అందించే వివిధ రకాల రుణాలను సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించడం అత్యంత కీలకమని తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచితే పంట ఉత్పత్తి అధికమై రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతుల వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల నష్టం వాటిల్లుతోందని, నమోదులో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జరిగిన పొరపాట్లను 15 రోజుల్లో సవరించాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాలు చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రైతులు ఉత్పత్తి స్థాయికి ఎదగడం ద్వారా సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు.అంతకుముందు, డిసెంబర్ 2025 క్వార్టర్ ముగింపు నాటికి బ్యాంక్ సాధించిన ప్రగతి, వివిధ రంగాల్లో పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీఏసీఎస్ బలోపేతం, రైతుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో నాబార్డ్ డిడిఎం ఎల్. సుజిత్ కుమార్, టీఎస్ సీఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, ఖమ్మం డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

